17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 15 మార్చి 2024
పేజీలు : 8

భూగర్భ జలాలు పెంపొందించుకునేందుకు

# వర్షపు నీటిని సంరక్షించాలి

### కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి14): భూగర్భ జలాలను పెంపొందించేది గాను వర్షపు నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి అన్నారు. మిగతా 2లో

నకిలీ విత్తనాలతో

# వరి పంట నష్టం

- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు.
- ఫర్టిలైజర్స్ షాప్‌లపై .. చూసి చూడనట్టుగా తనిఖీ
- నష్టపోయిన రైతులను గుర్తించి. ఆదుకోవాలని డిమాండ్



యాచారం మేజర్ న్యూస్) మార్చి 14)

అరగలం కష్టపడి పండించిన రైతులకు అన్ని కోణాల్లో నష్టమే కొనసాగుతుంది. యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు వరి సాగుపై ఎక్కువ మక్కువ చూపుతూ సాగు చేశారు. వివిధ రకాల నాణ్యమైన వంగడాలను కోరుతూ వరి విత్తనాలను వివిధ రకాల ఫెర్టిలైజర్ షావు నుండి కొనుగోలు చేసి ఎంతో కష్టపడి వరి నారు కోసం సాగు చేయగా మొలకేతే దశలోనే సరిగా రాక నష్టం జరిగింది. నాశిరకం విత్తనం మొలకెత్త కపోవడం చలి తీవ్రత తెగులుకు తట్టు కోలేక వేసిన దాంట్లో సగభాగమే మొల కెత్తి నారొచ్చింది. కొద్దిగా వచ్చిన వరి నారును ఎంతో శ్రమించి రైతులు నాటు ను పెట్టగా పూర్తిగా తెగుళ్లకు గురై వరి పంట పూర్తిగా నశిస్తున్న తరుణంలో మళ్లీ రైతులు ఫెర్టిలైజర్ షాప్ల చుట్టు తిరిగి మందులు తీసుకొచ్చి పిచికారి చేయగా అందులో సగభాగమే రైతులకు పంట పండే అవకాశం ఏర్పడింది మిగతా 2లో

పదవ తరగతి పరీక్షల్లో...

# పొరపాట్లకు తావివ్వకూడదు

- పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు కలెక్టర్ ఆదేశం
- 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 14) : పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. గురు వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవ నంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సం బంధిత 239 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో... నోడల్ అధికారులది కీలక పాత్ర

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శశాంక**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 14) : రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శశాంక అన్నారు. మిగతా 2లో

# పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 14): వచ్చే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా 2లో



వేసవిలో తాగునీరు సమస్యలు రాకుండా

# గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

- ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి
- పదవతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- వీసీలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి14): ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల తహసిల్దార్లు,ఏం పిడి ఓ లు, ఎ పి ఓ లు , టి ఎ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... గ్రామపరిధిలో ఎన్ఆర్ఇజిఎస్‌ను వ్యవ స్థను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్యను పెంచుతూ పనులు చేయించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న వారికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మిగతా 2లో

### పదవ తరగతి పరీక్షల్లో...

# పొరపాట్లకు తావివ్వకూడదు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18వ తేది నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించాలని, మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, హాల్ టికెట్ లను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడపాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో మొబైల్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశా వర్కర్ ను, అవసరమైన మందులు ప్రతి పరీక్ష కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్ష సమయానికి ముందే రావాలని చివరిదాకా ఉండాలని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు పటిష్టంగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వే లెన్స్, వీడియో, వీవింగ్ సర్వే లెన్స్, ఎంసీసీ బృం దాలతో డీసీఓ రాజేందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కేశు రామ్, డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ తిరుమలేష్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాను ప్రకాష్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వే లెన్స్, టీంల బాధ్యతలను తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు 24/7 పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం లాంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఇబ్బందులు తెలియని విషయాలు ఉంటే సంబంధిత ఉన్నత అధికారులను అడిగి తెలుసుకోవాల్సింది గా తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో స్టాటిస్టిక్ సర్వేలెన్స్ చురుగ్గా పనిచేయాలని ఎక్కడైనా 50వేల రూపాయల కంటే అధికంగా నగదు రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే ఎలాంటి ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే దానిని సీజ్ చేసి ట్రెజరీలో డిపా జిట్ చేయాలి అని అన్నారు. సీజ్ చేసిన నగదు వివరాలు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి చూపించి తమ నగదును విడుదల చేసుకోవచ్చు అని తెలిపారు. 10 లక్షల రూపాయల వరకు ఆధారాలు లేకపోతే ఇన్ కమ్ టాక్స్ వారికి సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, రాజకీయ ప్రకటనలకు సంబంధించిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారులు గమనించాలన్నారు. సి విజిల్ యాప్ ఈ ఎస్ఎంఎస్ యాప్ లను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే సి విజిల్ యాప్, ఇఖిఓఖి యాప్ ల ద్వారా ఫిర్యాదు చేసే విధంగా ఎన్నికల కమిషన్ యాప్ రూపొందించిందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణిత సమయంలో పరిష్కరించే సమయంలో ఆధారాలు సేకరించాలన్నారు. సీజ్ చేసిన డబ్బులు వస్తువులను ఈఎస్ఎంఎస్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలి అన్నారు. సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో కంప్లైంట్ ను చేదించి సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది అని అన్నారు. ఎన్నికల్లో అక్రమాల నివారణకు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, టీంలు కృషి చేయాలని తెలిపారు. ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి వి టి, ఎం సి సి టీంలకు వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనిచేయాలన్నారు. జిల్లాలో కంట్రోల్ రూమ్ 24/7 నిర్వహించాలని ఫిర్యాదుల సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి విధులు ఏర్పాట్లు తదితర విషయాలపై జిల్లా ట్రైనర్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో టీం అధికారులు, వ్యయ పరిశీలకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో...

# నోడల్ అధికారులది కీలక పాత్ర

**మొదటిపేజీ తరువాయి...** గురువారం జిల్లా కలెక్టర్ శశాంక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత స్వీప్ నోడల్ అధికారికి సూచించారు. పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించుటకు ఇంకా తమ సిబ్బంది వివరాలు అందజేయని ఆయా శాఖల వారీగా తమ సిబ్బంది వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని సూచించారు. సిబ్బందికి సంబంధించిన ఇంటి చిరునామాలు, ఎపిక్ కార్డుల వివరాలు తప్పనిసరిగా అందించాలని, ఇంకా వివరాలు అందించని శాఖల వారు వెంటనే జిల్లా పరిశ్రమల శాఖ వారికి అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, డీసీసీఓ ధాత్రి దేవి,డిపిఓ సురేష్ మోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో తాగునీరు సమస్యలు రాకుండా

# గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** అను కున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచు కోవాలన్నారు. క్లస్టర్ వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఊరికి ఉపయోగపడే పనులు చేపట్టాలని, గ్రామాల పరిధిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా పైప్ లీకేజీ ఉంటె వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పంచాయతి సెక్రటరీలు, ఎ ఇ లు , ఎం పి డి ఓ ల అద్వర్యం లో త్రాగు నీటి సమస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్య పరిష్కరించే విదంగా ముందుకెళ్ళాలని సూచించారు. ఈ నెల 18 నుండి మొదలయ్యే పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 80 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి మాస్ కాపీయింగ్ జరుగకుండా చూడాలని, పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు , అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, పరీక్షలు ఉన్నన్ని రోజులు జిల్లా లో మున్సిపాల్టి పరిధిలో మరియు మండల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టాలని , ప్రతి సెంటర్ కు ఒక స్పెషల్ అధికారిని నియమించడం జరుగుతుందని, ముందే పరీక్ష కేంద్రాలకు వెళ్లి చెక్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, సి ఇ ఓ జడ్ పి సుదీర్, డి ఇ ఓ రేణుకాదేవి ,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , మిషన్ బగీరథ ఇ ఇ బాబు శ్రీనివాస్ , గ్రిడ్ ఇ ఇ చల్మారెడ్డి, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, తహసిల్దార్లు , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు పెంపొందించుకునేందుకు వర్షపు నీటిని సంరక్షించాలి

**మొదటిపేజీ తరువాయి...** గురువారం కలెక్టరేట్ జిల్లా సమాఖ్య భవనంలో భూగర్భ జలాల సమస్యలు, నిర్వహణపై ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ... వర్షాల ప్రభావం వల్ల ఉపరితల జలం మానవ అవసరాలకు సరిపోవడం లేదన్నారు. ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టేందుకు చెక్ డ్యాంల నిర్మాణాలు పెద్ద మొత్తంలో చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు చురుగ్గా పాల్గొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగు కార్యాచరణలను చేపట్టాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెద్ద మొత్తంలో చెరువులు కుంటల్లో వర్షపు నీరు వచ్చే విధంగా కాలువల ఏర్పాట్లకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూగర్భ జలాల శాస్త్రవేత్తలు రాణి వి.ఆర్, డాక్టర్ సుధీర్ కుమార్, టీ.మాధవ్ అథర్వ పవర్, యాదయ్య, శరత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలే సుప్రీమ్

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 14): కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలే సుప్రీమ్ అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్యారెంటీలు అమలు జరిగి తీరుతాయని మహేశ్వరం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... నాడు ఫామ్ హౌస్ సీఎం కేసీఆర్ నేడు ప్రజాపాలన సీఎం రేవంత్ అని కితాబు ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి ఇచ్చిన హామీలను పథకాలను వెంటనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. గత పాలనలో అవినీతి విచ్చలవిడిగా జరిగిందని కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రి అధికారులు కార్యకర్తలు ఉన్నారని ఆయన తెలిపారు. గ్రామాలలో సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలు తీర్చాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు సుప్రీమ్ అని కొనియాడారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత నాది అని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల నాయకులు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 14 ) మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన కటుకూరి సాయిలు గత కొద్దిరోజుల నుండి అనారోగ్యానికి గురై మృా ఎతి చెందారు. అదే గ్రామానికి చెందిన గడియ యాదమ్మ అనారోగ్యంతో మృా ఎతి చెందారు. ఇరువురి మృాఎతుల కుటుంబాలకు గురువారం శెట్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి చెరో రూ . 5000వేల చొప్పున రూ. పదివేల ఆర్థిక సహాయాన్ని మృాతుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

### నకిలీ విత్తనాలతో

# వరి పంట నష్టం

**మొదటిపేజీ తరువాయి...** గతంలో రైతాంగం రైతులు ఒకసారి సామాన్యమైన తన పండించిన వరి ధాన్యాన్ని విత్తనాలుగా ఉపయోగించి మెరుగైన పంటలు పండించేవారు నేడు పూర్తిగా ఫెర్టిలైజర్స్ షాప్ పైనే ఆధారపడి నాణ్యమైన విత్తనాలకు కొనుగోలు చేసేందుకు కృాఎషి చేయగా ఫెర్టిలైజర్ షాప్ విత్తనాలు అధిక ధరలకు విక్రయించగా నారులో మెలకువ లేకపోవడం సాధారణ తెగులు గురయ్యే పూర్తిగా నశించిపోతున్నాయి. వరి చేను ఫర్టిలైజర్ షాపు వాడు క్రిమి సంహారక మందుల వాడితో కుమ్మక్కై మందులు కొడితేనే పంటలు పండే విధంగా విత్తనాలు పంపించేస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాల సరఫరా చ్చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు భావిస్తున్నారు. ఫెర్టిలైజర్ షాప్ వాళ్లను తనిఖీ చేయకపోగా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారాని రైతులు ఆరోపిస్తున్నారు. వేల రూపాయల వేచించి నారు పోయేగా పంట రాకపోవడంతో తీవ్ర నష్టపోయిన రైతులను ఆదుకునేదేరని వారి పై చర్యలు తీసుకొనేదెలాని నష్టపోయిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలకు ఎంత ఖరీదైన సరే చెల్లించేందుకు రైతులు ముందున్న ఫెర్టిలైజర్ షాప్ వారు క్రిమిసంక మందుల వాడితో కుమ్మక్కయ్యే ఇలాంటి విత్తనాలు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నకిలీ వరి ధాన్యం విత్తనాల వలన నష్టపోయిన రైతులను గుర్తించి సంబంధించిన విత్తనాల పంపిణీ వారిపై చర్యలు తీసుకోవాలని వివిధ రైతు సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,14):అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.మేడ్చల్ మల్కాజిగిరి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అదనపు కలెక్టర్ అభిషేఖ్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన



ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని,అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు.




ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు,నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.

# బొమ్మరాసిపేటను సందర్శించిన రాష్ట్ర ధరణి అధ్యయన కమిటి

- ధరణి బాధిత రైతులతో ముఖాముఖి
- రైతులను నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్న అధ్యయన కమిటి
- ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని, రెవెన్యూ అధికారులు వేధించుకు తిన్నారన్న రైతులు
- తమ భూ సమస్యలకు పరిష్కారం చూపాలని రైతుల వేడుకోలు
- సమస్యను పూర్తిగా స్టడీ చేసి, పరిష్కారనికి మార్గం చూపుతామని హామీ
- ఇదొక పెద్ద భూ భాగోతమన్న ధరణి అధ్యయన కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి
- ధరణి దోపిడీకి బొమ్మరాశిపేట రైతులే ప్రత్యక్ష నిదర్శనం
- భూ రెవెన్యూ చట్టాల నిపుణుడు న్యాయ సేవకుడు ఎం. సునీల్ కుమార్



రైతుల సమస్య లపై మాట్లాడుతున్న ధరణి అధ్యయన కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి,14): రాష్ట్రంలో ధరణి పోర్టల్ ను అడ్డు పెట్టుకొని గత బీఆరెస్ ప్రభుత్వం లోని పెద్దలు, రెవెన్యూ అధికారులు అనేక మంది రైతులను ఇబ్బందులకు గురి చేశారన్నది జగమెరిగిన సత్యం. దీనితో, అనేక మంది రైతులు తమ భూములను దక్కించుకోలేక కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నది వాస్తవం. అలాగే, ధరణిని అడ్డుపెట్టుకుని జిల్లాల కలెక్టర్లు , రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు రైతుల రక్తం పీల్చేశారన్న సంగతి తెలియంది కాదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ధరణి వల్ల నష్టపోయిన రైతుల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయి ధరణి అధ్యయన కమిటీని వేసిన విషయం తెలిసిందే. ఆ కమిటి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఈ నెల ఫస్ట్ నుంచి స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించి ఈ నెల 17 వరకు కొనసాగిస్తోంది.

**బొమ్మరాసి పేటను సందర్శించిన ధరణి అధ్యయన రాష్ట్ర కమిటి:**

భూముల సమస్యలను పరిష్కరించే కార్యక్రమంలో, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా, ధరణి అధ్యయన పరిశీలన కమిటి చైర్మన్ మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ఆధ్వర్యంలో భూమి సునీల్ కుమార్, భూదాన భూముల పరిశీలన కమిటి సభ్యులు చంద్ర శేఖర్ రెడ్డి లు గురువారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం బొమ్మరాశి పేట గ్రామ రైతుల భూములను సందర్శించారు.

**తమ గోడు వెళ్లబోసుకున్న ధరణి బాధిత రైతులు:**

బొమ్మరాసిపేట సర్వే నెంబర్: 323 నుంచి 409 గల సుమారు 500 ఎకరాలను స్థానిక రైతులు నల్గొండ జిల్లాకు చెందిన దుగ్గిరాల అనే పేరుగల వ్యక్తి నుంచి కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన భూములకు మాకు పాస్ బుక్కులు కూడా ఉన్నాయని, అయితే కొంత కాలం తర్వాత పై వ్యక్తికి చెందిన మనుమడుని అని చెప్పి లీలా యుగెందర్ అనే వ్యక్తి కొంత మంది రాజకీయ నాయకుల అండతో తమ భూములను కాజేయాలని పన్నాగం పన్నారని, దీనికి ఆసరాగా చేసుకుని, ధరణి పోర్టల్ లోని లోపాలను అడ్డుపెట్టుకుని జిల్లా కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు గత కొన్న ఏళ్లుగా వేధించుకు తిన్నారని, అలాగే, గత కలెక్టర్ మా భూములను ధరణి నిషేధిత జాబితాలో పెట్టారని, దీని మూలంగా తాము ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందని



తహశీల్దార్‌ను కలసి వివరాలు తెలుసుకుంటున్న కమిటీ సభ్యులు



తమ సమస్యలను కమిటీకి వినతి చేస్తున్న రైతులు

రైతులు తమ సమస్యలను ధరణి కమిటికి విన్న ఉంచుకున్నారు. తమ భూములను ధరణి నిషేధిత జాబితా నుంచి తొలగించి, క్రయ విక్రయాలు చేసుకునేలా అవకాశం కల్పించాలని ఆ రైతులు కోరారు.

**రైతులను ఉద్దేశ పూర్వకంగానే ఇబ్బందులు పెట్టారు: ధరణి అధ్యయన కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి:**

కోర్టు తీర్పులు రైతులకు అనుకూలంగానే ఉన్నాయి. ఎవరో పిటిషన్ వేస్తే దానిని ఆసరాగా చేసుకుని అధికారులు ఉద్దేశ పూర్వకంగానే రైతులను ఇబ్బంది పెట్టారని స్పష్టం అవుతోంది. రైతుల భూములను ధరణి నిషేధిత జాబితా పెట్టి, బయ బ్రాంతులకు గురి చేసి డబ్బు సంపాదించుకున్నారని అర్థమవుతోంది. రంగారెడ్డి లో అవినీతి అక్రమాలకు పాల్పడిన పెద్ద మనిషే ( ఉన్నతాధికారి ) ఇక్కడా చేసిందని ధరనీ కమిటి చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ఇది ఒక పెద్ద భూ కుంభకోనమని, బ్రోకర్లకు అధికారులు అండగా ఉండటం వల్లే ఇదంతా జరిగిందన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారం లభించే వరకు అండగా ఉంటామన్నారు. ఒక్క గుంట కూడా పోకుండా చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోదండ రెడ్డి రైతులకు సూచించారు.

**భూ వివాదం సృష్టించి పెట్టారు: భూమి సునీల్ కుమార్:**

బొమ్మరాశిపేట లో ప్రతి సర్వే నెంబర్ లో వివాదం సృష్టించి పెట్టారు. రైతుల భూములను ధరణి నిషేధిత జాబితాలో పెట్టి, రైతులను ఇబ్బందులు పెట్టారు. బొమ్మరాశి పేటను ఒక కేస్ స్టడీగా తీసుకుంటాం. ఒక్కో కేసు ను సెపరేట్ గా తీసుకుని పరిశీలించి, పరిష్కరించాల్సి ఉంటుంది. అలాగే, ఇక్కడి రైతుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని కమిటి సభ్యులు భూమి సునీల్ కుమార్ వెల్లడించారు.

**శామీర్ పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డిని కలిసిన కమిటి:**

బొమ్మ రాసి పేట లో రైతుల సమస్యలను తెలుసుకున్న కమిటి నాయకులు అనంతం శామీర్ పేట మండలం తహశీల్దారు యాదగిరి రెడ్డిని కలుసుకున్నారు. రైతులు ఎదురు కుంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఇక నుంచి తమ వద్దకు రైతులేవరైనా సమస్యపై వచ్చినప్పుడు సావధానం గా విని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బొమ్మ రాసి పేట లో రైతుల భూములపై పిటిషన్ వేసిన వారి వివరాలు, అలాగే మండలంలో ఉన్న ప్రభుత్వ, అసైన్ భూములు, భూదాన భూముల వివరాలు ఇవ్వాలని కోరారు. అందుకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించి తప్పకుండా అన్ని వివరాలు అందజేస్తానని పేర్కొన్నారు.



పాల్గొన్న రైతులు

## ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 8 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి14): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో భాగంగా పన్నెండవ రోజైన గురువారం మాల్ ప్రాక్టీస్కు పాల్పడుతున్న 8 మంది విద్యార్థులపైన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు.పెద్దేముల్ పరీక్షాకేంద్రంలో కాపీ చేస్తున్న 6 మంది విద్యార్థులను, అదేవిధంగా కోకట్లోని పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులను తెలంగాణ ఇంటర్ బోర్డు పరిశీలకులు డీబార్ చేసినట్లు తెలిపారు. కాగా జనరల్ కోర్సులలో 6,447 మంది విద్యార్థులకు గాను 6,301 మంది విద్యార్థులు, అదేవిధంగా ఒకేషనల్ కోర్సులలో 1,298మంది విద్యార్థులకు గాను 1,255 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ రోజు జనరల్ కోర్సులకు సంబందించిన పరీక్షలు ప్రశాంతం గా ముగిసినట్లు ఆయన తెలిపారు. ఒకేషనల్ పరీక్షలు మరో రెండు రోజులు కొనసాగనున్నాయని చెప్పారు.

# కన్నెర్ర చేసిన కోర్టు

- డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైల్, 9 మందికి జరిమానా
- తీర్పు చెప్పిన మెజిస్ట్రేట్ అశోక్

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 14)ః తాండూరు పట్టణానికి చెందిన డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారిపై కోర్టు కన్నెర్ర చేసింది మద్యం సేవించి వాహనాలు నడిపి ఇతరులకు ఇబ్బందులు కల్గించినందున తాండూరు టౌన్ పోలీస్‌లు. వారినీ పట్టుకొని గురువారం నాడు తాండూరు వికారాబాద్‌కు చెందిన సెకెండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నా మాల అశోక్ ముందు పది మందిని ప్రవేశపెట్టారు. డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇందులో ఒక్కరికి రెండు రోజుల జైల్ శిక్ష, ఇద్దరికీ రెండు వేల చొప్పున, మరో ఏడుగురికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఈ విషయ లను తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇలాంటి శిక్ష లు తప్పవు అని ఆయన అన్నారు. ఎవరైనా కుడా తాము ఇలాంటి తప్పులు చేస్తూ తాము ఇబ్బందులు పడడంతో పాటూ ఇతరులకు ఇబ్బందులు కల్గించవద్దు అని సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## 141వ మార్క్స్ వర్ధంతి : ఘన నివాళులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 14)ః స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రపంచ కార్మికుల హక్కుల కోసం, దోపిడీ లేని సమాజం కోసం పోరాటం చేసిన తత్వవేత్త కార్ల్ మార్క్స్ యొక్క వర్ధంతి కార్యక్రమాన్ని న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాములు, పి.శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్, జైపాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థి సహకారం ఎంతో గొప్పది : ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులు





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 14 ) : పూర్వవిద్యార్థి సహకారం ఎంతో గొప్పదని ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులు అన్నారు. గురువారం కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధి కోసం గుంజల్‌పహడ్ గ్రామానికి చెందిన కే కృష్ణ రూ.40వేల మైక్‌సెట్‌ను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్య అభిస్తుందని తెలిపారు క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకుంటారని వివరించారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో గొప్పదని పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకుని అంచెలంచెలుగా ఎదిగి అదే పాఠశాలకు సహాయాన్ని అందించడం మరవలేనిది అని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థు శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. అదే విదంగా దాతలను శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రాజేష్ పటేల్ సుదాకర్ పెద్ది శ్రీనివాస్ పాత్రికేయులు శంకర్‌జి, పాఠశాల ఉపాధ్యాయులు పుష్ప, రాజు, వీరా భద్రప్ప, జనార్ధన్‌రెడ్డి, రామ్‌చెంద్రుడు, వెంకటయ్య, పడకంటి శ్రీశైలం పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 14) ః మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైముదా అన్నారు. గురువారం చేవెళ్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జనాభాలో సగ భాగమైన మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల రక్షణకోసం ఎన్ని చట్టాలు చేసిన లైంగిక వేధింపులు, వరకట్న చావులు ఆగటం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యవంతమైనప్పుడే వారి హక్కులు పొందవచ్చన్నారు. జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, లలిత, అనురాధ, యాదమ్మ, జయమ్మ తదితరులు ఉన్నారు.

## బాలాజీ నగర్ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 14): 31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ కాలనీ 31వ డివిజన్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ఆమె ప్రసంగించారు.... సమాజ పునాదికి ఎంతో గొప్ప, అన్ని రంగాలలో మహిళలు ఎల్లప్పుడు ముందు ఉండాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, మహిళలు, సరోజ, కావ్య, ఇందిరా, సంగీత, స్రవంతి, మహాలక్ష్మి, వనిత, విజయలక్ష్మి, స్వప్న, సుభాషిని, మంగమ్మ, శారదా, నీరజ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విజయం సాధించాలి

### ఉపాధ్యాయులు చెన్నారెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 14 ) : ప్రతి విద్యార్థి అత్యున్నత విజయం సాధించాలి అని ఉపాధ్యాయులు చెన్నారెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వపరిపాలన, వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో గొప్ప స్థానానికి ఎదగాలని మర్గనిర్ధేశం చేశారు. ప్రతి విషయాన్ని అభ్యసించాలని పేర్కొన్నారు. పది విద్యార్థులు తప్పనిసరి 10/10అర్హత సాధించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమ శిక్షణతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి కులస్తులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీబీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 14) : రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీబీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశచరిత్రలోనే మొదటిసారిగా పద్మశాలి కులస్తులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్పోరేషన్ ద్వారా వెనుకబడిన పద్మశాలి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థికంగా బలపడుతారని తెలిపారు. దీంతో పాటు చేనేత వృత్తిలో ఉన్న వారికి ఎంతో దోహదపడుతుందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో పద్మశాలి కులస్తుల గురించి ఏ పార్టీ పట్టించుకోలేదని అన్నారు. మొట్టమొదటి సారిగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి పద్మశాలి కులస్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఆయన వెల్లడించారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా పాండాల జంగయ్య గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 14) : బీజేపీ మండల అద్యక్షుడిగా పాండాల జంగయ్య గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అద్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని, కార్యకర్తలు, కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాండాల జంగయ్య గౌడ్ తెలిపారు. కాగా పాండాల జంగయ్య గౌడ్ గతంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా , మండల ఇంచార్జీగా, ఆరుట్ల గ్రామ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. తన అద్యక్ష నియామకానికి సహకరించిన జిల్లా అద్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య, సీనియర్ నాయకులు మారగోని శ్రీశైలం లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభం...




మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 14)ః ఎండాకాలంలో ఎవరు ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశ్యంతో మణికొండ మున్సిపల్‌లోని ఆర్కే సర్కిల్ వద్ద వీఆర్‌ఫర్‌యు ట్రస్టు ఆద్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి మూడు నెలలకు సరిపడా మినరల్ వాటర్ ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరికి దాహాం తీర్చుకోవడానికి చలివేంద్రాలు చాలా బాగా ఉపయోగపడుతాయని అన్నారు. ఒకరిని ఒకరు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడానికి ముందుకు రావాలని కొరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, రామక్రిష్ణారెడ్డితో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్‌లో సుఖీభవ చాయ్ హెూటల్ ప్రారంభం




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 14): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన సుఖీభవ చాయ్ హోటలను బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్, రెడ్డి హోటల్ యజమాన్యం కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పొందాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 14) ః ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగిసిన నేపథ్యంలో అధ్యాపకులు పరీక్షా కేంద్రాల వద్దకు వెళ్లి డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలపై ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్‌చేస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు అనురాధ, రూప్న, వైష్ణవి, జ్యోతి, షేక్ మహబూబ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

# అన్ని రంగాలలో మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ కృషి

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



కమ్యూనిటీ భవనం ప్రారంభిస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి, కౌన్సిలర్ల చింతల రాజశేఖర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 14) : అన్ని రంగాలలో మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ ఐక్యతతో ముందుకు సాగుతుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని యంనంపేట్ ఈడబ్ల్యూస్ కాలనీలో దాదాపు రూ.35లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని గురువారం స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌తో కలసి చైర్మన్ కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరతలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీ ప్రజలకు అవసరతలకు కమ్యూనిటీ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, ఏఈ నరేష్ కుమార్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య, బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆకిటీ బాల్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, భైరా ఐలయ్య, సగ్గు రవీందర్, మెట్టు గణేష్ యాదవ్, నరేందర్, శ్రీరాము, జాని, బాబు, యోగానంద్, శంకర్, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 14) : ప్లాస్టిక్ నిషేదంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యయలంలో గురువారం షాపుల యజమానులతో ప్లాస్టిక్ నివారణపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిందని, ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాధకరమని, నేడు కాలుష్యంతో వాతావరణంలో పెను మార్పులు వచ్చి కొత్త కొత్త వ్యాదులు వస్తున్నాయని గుర్తు చేశారు. షాపులలో ప్లాస్టిక్ కవర్లకు బదులు బట్ట సంచులు, జూట్ బ్యాగులు, పేపర్ కవర్లు వినియోగించాలని సూచించారు. సమిష్టి కృషితోనే ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ సాధన సాధ్యమైతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, రవీందర్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, నల్లవెల్లి శేఖర్, భైర ఐలయ్య, షాపుల యజమానులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంటు స్థానం బిఆర్ఎస్ పార్టీదే

- కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు

**రాయిస్ అహ్మద్ ఖాన్**



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 14)ః చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రైస్ హామద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని. హామీలు అమలు చేయడం చేతకాక బిఆర్ఎస్ పార్టీని నిందిస్తుందని మండిపడ్డారు గ్రామాలలో తాగునీరు లేక రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుబంధు లేక ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ ఏర్పడిన నాటి నుంచి మొదటి సారిగా బడుగు బలహీనవర్గాల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను ఎంపిక చేయడంపై కెసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. మోసపూరిత మాటలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 6 గ్యారంటీల హామీలతో అనతి కాలంలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు.

తెలంగాణ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు రైతులకు రైతుబంధు లేక ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. అధికారం ఎక్కడుంటే అక్కడ వెళ్లే నాయకులకు ఈ ప్రాంత ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

# ఘనంగా తెలంగాణ మోడల్ స్కూల్ వార్షికోత్సవం

- చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి
- సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి
- రెసిడెన్షియల్ ప్రధానోపాధ్యాయులు వై.ప్రకాష్ గౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 14)ః చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని తెలంగాణ మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వై. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. తాండూరు మండల జినుగుర్తి ఎక్స్ రోడ్ సమీపంలోని తెలంగాణ మోడల్ హై స్కూల్ మరియు జూనియర్ కళాశాల వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గోనేలా ప్రోత్సహించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు. అంతకు ముందు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమములో అయినెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సప్ప జ్యోతి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ నర్సిములు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



### కరెంట్ బిల్లు చెల్లించాలని అధికారులు

# వినియోగదారులను వేధించరాదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14)ఃగృహ విద్యుత్ వినియోగదారులను బిల్లు చెల్లించాలని అధికారులు వేధించరాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలను కరెంటు అధికారులు బలవంతంగా కరెంటు బిల్లులు వసులు చేయడం సరి అయింది కాదని అన్నారు.పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎవరు కూడా కరెంటు బిల్లులు కట్టొద్దని పేర్కొన్నారు.వ్యవసాయ సంబంధించిన బోరు బావుల బిల్లులు మాత్రమే కట్టాలని అన్నారు.బలవంతంగా వసూలు చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన వాదాన్ని తీసుకెళ్లి

# దొరల కాళ్ల కాడ పెట్టడం అనైతికం

- ధర్మసమాజ్ పార్టీ(డిఎస్‌పి) జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్‌పి నాయకులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి14)ఃబీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన వాదాన్ని తీసుకెళ్లి దొరల కాళ్ల కాడ పెట్టడం అనైతికమని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గండు రవీందర్ మహారాజ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.....ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారాధన్ మహారాజ్ పై ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ చేసిన వాఖ్యాల ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.తన సప్రయోజనం కోసం ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ రాజకీయాలు వదిలి సన్యాసం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులుయాదగిరి , మల్లికార్జున్ , వెంకటేష్, రమేష్ ,శ్రీనివాస్ మహారాజ్,కమిటీ సభ్యులు వెంకటేష్ ,మల్లేష్, రాజు, శేఖర్ మహారాజ్, సత్యం ,చరన్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 14)ః

దోమ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి కొల్లూరు చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ఫ్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో కీలకమైన మలుపు పదో తరగతి అలాంటి పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.గతంలో కంటే ఈ సారి మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,రాజు ,రబ్బానీ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి

## ఆమనగల్ ఎంపీడీవో ఫారుఖ్ హుస్సేన్






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 14 )క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శరీరధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమనగల్లు ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్ అన్నారు. గురువారం ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువజన కేంద్రం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా శ్రద్ధ వహించి కష్టపడి పైకి ఎదగాలన్నారు. క్రీడలు ఆడడంతో పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు లభిస్తాయన్నారు. విద్యార్థినీలకు ఫిట్నెస్ రన్ నిర్వహించిన పోటీలలో ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ఆమనగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మీనాక్షి, రెండో బహుమతి కావ్య, మూడో బహుమతి సంతోష కు లభించినట్లు ఆయన వివరించారు. వాలీబాల్ పోటీలలో ఆరు టీంలు పాల్గొన్నారు. ఆకుతోటపల్లి, మేడిగడ్డ, కోనాపూర్, చంద్రాయణ పల్లి, రామ్ నుంతల, ఆమనగల్లు గ్రామాల టీంలు పాల్గొన్నట్లు ఆయన వివరించారు. మొదటి బహుమతి కోనాపూర్ టీంకు దక్కిందని రెండో బహుమతి రామ్ నుంతల టీం దక్కించుకుందని ఎంపీడీవో తెలిపారు. ఖో ఖో పోటీల్లో మూడు టీంలు పాల్గొన్నారు. ఆకుతోటపల్లి, మేడిగడ్డ, రానుంతల టీంలు పాల్గొనగా ఇందులో మొదటి బహుమతి రానుంతల, రెండో బహుమతి మేడిగడ్డ టీంలు దక్కించుకున్నాయని ఆయన తెలిపారు. వారందరికీ మోడల్స్, సర్టిఫికెట్లు, కప్పులను పిడి జ్యోతి ద్వారా ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు ఆయా పాఠశాలల పిఈటిలు క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.

# కూరగాయల గంప నిర్వాహకులపై ప్రభుత్వ భూ కబ్జా కేసు నమోదు చేసిన పోలీసులు

**ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : సీఐ పవన్ కుమార్ రెడ్డి**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మొయినాబాద్ రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ విధులకు ఆటంకం కలిగించి బెదిరింపులకు దిగి దాడులకు ప్రయత్నించిన ఆర్గానిక్ కూరగాయలు నిత్యవసర వస్తువుల వ్యాపారం చేస్తున్న కలగూర గంప నిర్వాహకుల పై బుధవారం సెక్షన్ 447 353 506 504 r/w34 IPC.3PDPPA వంటి పలు సెక్షన్ల కింద ప్రభుత్వ భూ కబ్జా కేసు నమోదు చేయడం జరిగిందని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు సిఐ పవర్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని సురభి వెంచర్లో కొందరు వ్యక్తులు చిలుకూరు రెవెన్యూ గల 277 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని చిలుకూరు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల తాసిల్దార్ గౌతమ్ కుమార్ మంగళవారం ప్రభుత్వ భూమి పరిశీలించేందుకు సర్వేయర్ రవీందర్ రెడ్డి రెవెన్యూ సిబ్బందితో కలిసి సురభి వెంచర్ లోకి వెళ్లారు అక్కడ ఆర్గానిక్ స్టోర్ కలగూర గంప పేరుతో వ్యాపారం చేస్తున్న మేకల కళ్యాణ్ చక్రవర్తి అతని భార్య శ్రీదేవి వారి అనుచరులతో కలిసి భూమిని పరిశీలించేందుకు వెళ్లిన తాసిల్దార్ పై రెవెన్యూ సిబ్బందిపై బూతులు తిడుతూ మా అనుమతి లేకుండా ఈ వెంచర్ లోకి ఎలా వస్తారు అని దాడులకు పాల్పడ్డారని తెలిసింది ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా 111 నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు అక్కడికి వెళ్లిన మీడియా సిబ్బందిపై కూడా దురుసుగా మాట్లాడుతూ దాడులకు ప్రయత్నించారని తెలిసింది దాంతో రెవెన్యూ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఆయన తెలిపారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ సన్యాసం తీసుకోవాలి

## - ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 14): రాష్ట్ర బీ.ఎస్.పి అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ సన్యాసం తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక్క ఎంపీ టికెట్ కోసం తెలంగాణలోని మూడున్నర కోట్ల బహుజనుల ఆత్మగౌరవాన్ని కెసిఆర్ పాదాల కింద తాకట్టు పెట్టడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ కేసీఆర్ ను విమర్శించలేదని సూచించారు. స్వేరో పేరుతో అమాయక నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేయడం సరికాదన్నారు. బహుజనుల అభివృద్ధి కోసం విశారద మహారాజ్ చేసిన పాదయాత్రను భంగం చేయడానికి ప్రయత్నించారని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ బహుజనులందరికీ క్షమాపణ చెప్పి రాజకీయ సన్యాసం తీసుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, రంగారెడ్డి జిల్లా ఈస్ట్ జోన్ కన్వీనర్ గుండ్రపల్లి అమరేందర్, జిల్లా కో కన్వీనర్ పి శేఖర్, నాయకులు నాగార్జున శ్రావణ్ ,ప్రదీప్ ,చక్రపాణి, జీవన్ పాల్గొన్నారు.




# కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వివాహిత మృతి

మొయినాబాద్ మేజర్ న్యూస్ : కడుపునొప్పి భరించలేక వివాహిత పురుగుల మందు తాగి మృాఎతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన కంది విజయ్ కుమార్ తండ్రి కంది జైహింద్ వృాఎత్తి లాండరీ షాప్ తన చెల్లెలైనా అంజలి(37) ను మొయినాబాద్ పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చాకలి యాదయ్య తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగించారు వారికి ఒక పాప ఒక బాబు ఉన్నారు అయితే 12వ తారీకు మధ్యాహ్నం సుమారు ఒకటి గంటల ప్రాంతంలో అంజలికి విపరీతమైన కడుపునొప్పి రావడంతో భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో ఒక పురుగుల మందు తాగింది వెంటనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అమ్మడాపూర్ చౌరస్తాలో గల భాస్కర హాస్పటల్ కి తరలించారు అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు శంషాబాద్ లోని ట్రేడ్ హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం ఆమె మరణించింది మృాఎతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అతివేగం, అజాగ్రత్తతో బైక్‌ను ఢీకొన్న కారు

## –ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 14) ః కారును అతివేగంగా నడిపిస్తూ ముందు ఉన్న బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో భార్య నవనీత(32) మృతి చెందగా భర్త మల్లయ్యకు తీవ్రగాయాలయ్యాయి. గురువారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామ స్టేజీ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన భార్యభర్తలు నవనీత, మల్లయ్యలు బైక్‌పై నగరంకు బయలుదేరారు. మల్లారెడ్డిగూడ స్టేజీ సమీపంలోకి రాగానే వెనుక నుంచి వస్తున్న కారు బైక్‌ను అతివేగంగా ఢీకొట్టారు. భార్య తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. భర్త పరిస్థితి విషమంగా ఉండటంతో నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ అతివేగంగా ఓవర్‌స్పీడ్ వల్లనే బైక్‌ను ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు

## మనస్థాపనతో వలస కార్మికుడు ఆత్మహత్య





కందుకూరు మేజర్ న్యూస్ (మార్చ్ 14): మద్యం మానేయమని మంద లించి నందుకు వలస కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మరణించిన ఘటన కందు కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం నుపడా జిల్లా,కొత్తిపాడ గ్రామానికి చెందిన బిష్ణు మజిహి ( 27) జీవనోపాధి గురించి మూడు నెలల క్రితం తన అక్క జయ మజహి నివాసం ఉండే కందుకూరు మండలం రాచులూరు గ్రామానికి జీవనోపాధి కోసం వచ్చి ఇక్కడే ఎన్ బీకే బ్రిక్స్ ఇటుక బట్టి నందు కూలి పని చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసైనాడు. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంట్లో అందరూ కలిసి భోజనం చేస్తున్న సమయంలో మృతిని అక్క అతన్ని మద్యం మానివేయమని మందలించినందుకు తాగిన మైకంలో ఇంట్లో నుంచి అలిగి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత మృతుని బావ అతని గురించి వెతకగా ఇటుక బట్టి పక్కన గల చింత చెట్టు కు టవల్ తో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించినాడు, ఇటుక బట్టీలో పనిచేయుచున్న మిగతా వ్యక్తులతో కలిసి చనిపోయిన వ్యక్తిని చెట్టు మీద నుంచి కిందికి దింపి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు మృతుని అక్క మజాహి ఫిర్యాదు మేరకు గురువారం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు ఇస్తున్నామని సీఐ మక్బుల్ జానీ వివరించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



కొందుర్గు , మేజర్ న్యూస్ ( మార్చి 14) : అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం గ్రామానికి చెందిన గూడెపు జంగయ్య(70) నాగిరెడ్డి వ్యవసాయ పొలం వద్ద అనుమానస్పద స్థితిలో పడి ఉండి మృతి చెందడం పై కుటుంబ సభ్యులు పలు అనామానాలు వ్యక్తం చేశారు. ఈ మెరకు కొందుర్గు పోలీసులకు పిర్యాదు చేయగా పోస్టుమార్టర్ చేసి మృతు దేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుమారుడు చెంద్రయ్య పిర్యాదు మెరకు కేసునమోదు చేసి దర్యాప్తూ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 14 )ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంట తండా సమీపంలో గుర్తుతెలియని వృాఎద్ధుడి మృాఎతి దేహం లభ్యమైనట్లు ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విఠాయిపల్లి గ్రామ కౌన్సిలర్ సుజాత రాములుకు తాండ ప్రజలు సమాచారం అందివ్వడంతో గుర్తుతెలియని వ్యక్తి మృాఎతుదేహం అక్కడపడి ఉందన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృాఎతదేహాన్ని స్వాధీన పరుచుకొని కల్వకుర్తి మార్చురిలో భద్రపరచడం జరిగిందని ఎస్ఐ బలరాం తెలిపారు.

# శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 14)ః తాండూరు మండలంలోని మైసమ్మ తాండలో తాండవాసులు నిర్వహించిన శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాండలో గల పలు సమస్యల పై స్పందిస్తూ త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం అతి త్వరలో బోర్ వేసే విధంగా కృషి చేస్తానని, తాండూర్ నియెకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టడం



జరుగుతుందన్నారు. అలాగే తండాకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఆర్ టి సి డిపో మేనేజర్ తో మాట్లాడి త్వరలో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని హామీ ఇవ్వడం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్నీ నాగప్ప, డాక్టర్ సంపత్ కుమార్, దారా సింగ్, రవీందర్ గౌడ్, ఉత్తమ్ చందు, బాల్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ జగదీష్, పురుషోత్తం రెడ్డి, రాజ్ కుమార్, ప్రవీణ్ గౌడ్, నరసింహారెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్టి ఘనపూర్ గ్రామాన్ని సందర్శించిన డిఎల్‌పిఓ శంకర్ నాయక్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 14)ః వేసవి కాలం రావడంతో గ్రామంలో మంచినీటి సమస్య, పరిష్కారం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంపై ప్రత్యేక చర్య తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు గురువారం మండల పరిధిలోని చిట్టి ఘనపూర్ గ్రామంలో శానిటేషన్,కంపోస్ట్ షెడ్,వైకుంఠధామం,నర్సరీల ను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు మంచినీటి ట్యాంకును సందర్శించడంగ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగు కాలువలు ఎప్పటికీ అప్పుడు శుభ్రపరచాలని కార్మికులకు సూచించారు,



పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం : హరిబాబు



**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు**
**ఎన్. హరిబాబు గౌడ్**

కీసర,మేజర్ న్యూస్ (మార్చి,14): మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని యాద్గార్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూనెముంతల హరి బాబు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ........ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మల్లారెడ్డి లెక్కలేనన్ని అవినీతి అక్రమాలు చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై పలు సందర్భాల్లో దుర్భాషలాడిన మల్లారెడ్డి తన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి చేరికను మేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తలు, నాయకులు మల్లారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మల్లారెడ్డి రాకతో బలహీనపడి, ప్రత్యామ్నా యంగా బిజెపి పుంజుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. మల్లారెడ్డి లాంటి అవినీతిపరులు కాంగ్రెస్ పార్టీలో చేరితే కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకొని మరింత అవినీతి చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరక ముందే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంసిపల్లి ఎంపీటీసీ నాగరాజు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి, 14) :
ఎంపీటీసీ నిధులతో సీసీ రోడ్డును ప్రారంభించిన గ్రామ ఎంపీటీసీ నాగరాజు. గురువారంమూడుచింతలపల్లి మండల కేంద్రంలో 1,వార్డ్ లో ఎంపీటీసీ నిధులతో దాదాపు రూ. 3 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును గ్రామ ఎంపీటీసీ నాగరాజు ప్రారంభించారు. ఎంపిటిసి మాట్లాడుతూ... గతంలో కోరినట్లు ఎంపీటీసీ నిధులను విడుదల చేయగానే సిసి రోడ్లను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, డిప్యూటీ తహశీల్దార్ నాగజ్యోతి, యాదగిరి , రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.



# పశువులకు వ్యాధి నివారణ టీకాలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 14)ః మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో పశువులు రోగాల బారిన పడకుండా వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందని జేఈవో అన్వర్ తెలిపారు. చల్లాపూర్ గ్రామంలో గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నివారణటికలు పశువులకు ఉచితంగా టీకలు ఇవ్వడం జరిగిందన్నారు. పశు పోషక టీకాలు వేయించి తమ పశువులను వ్యాధుల నుండి కాపాడుకోవాలి అన్నారు. ఈ అవకాశాన్ని పశుపోశకులు సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. జేఈవో అన్వర్ సత్యనారాయణ రెడ్డి సాయిబాబు వీఏ జాహిర్ పశువైద్య సిబ్బంది సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ఉత్సాహం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దృశ్యం

దారూర్, మేజర్ న్యూస్ (మార్చ్ 13)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ఉత్సాహం కలుగుతుందని భారతీయ కిసాన్ సంఘం మాజీ అధ్యక్షుడు అంజి రెడ్డిఅన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురువారం గీత యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు హాజరై గీత పారాయణం, విష్ణు సహస్ర నామం హనుమాన్ చాలీసా ను పఠించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం మాజీ అధ్యక్షులు అంజి రెడ్డి, యాదయ్య ఆచారి,గోవర్ధన్ రెడ్డి,పంతులు కుమార స్వామి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి నరోత్తంరెడ్డి, నరేందర్ రెడ్డి, రవికుమార్, ప్రకాష్, కెరెల్లి మాజీ ఉప సర్పంచ్ గొవర్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఓ వ్యక్తి మృతి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 14)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్ట బాస్ పల్లి గ్రామానికి చెందిన మంగలి పండరి (మృతుడు) బావిలో పడి మృతి చెందాడు. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాలు... బుధవారం గ్రామంలో ఒకరు మరణించడంతో అంతే క్రియలు ముగించుకొని గ్రామం సమీపంలో ఉన్న బావిలో స్నానం చేయడానికి వెళ్లిన మంగలి పండరి ప్రమాదవశాత్తు బావిలో పడి చెంది నట్లు భార్య ఫిర్యాదులో పేర్కొన్నదని ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14)ఃవిద్యుత్ ఘాతాని కి గురై గేదె మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. విరాల ప్రకారం సాల్విడ్ గ్రామానికి చెందిన చెంచు సాయన్న గేదె గడ్డి వేసుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు సాయన్న కన్నీరు మున్నిరు అయ్యారు. గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం తనని ఆదుకోవాలని వేడుకున్నాడు.

# జిల్లాలో మంజూరై వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలి



● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి14)ఃజిల్లాలో ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన టెలికాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే సిసి రోడ్ల నిర్మాణ పనులు ఫిజికల్ వర్క్ కంటిన్యూ చేస్తూ ఇప్పటికే పూర్తి అయిన వాటికీ ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని,సి సి రోడ్ల నిర్మాణ పనులలో అజాగ్రత వహించకుండా ఎఇలు ,డి ఇ లు అదనంగా టైం తీసుకొని సి సి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా సిసి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, డిఇలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 14)ః పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ అభ్యున్నతితో పాటు తల్లిదండ్రుల పేరుతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో మేడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మేయర్ చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ పదవి తరగతి పరీక్షలు విధ్యార్థులకు కీలకమైనవని అన్నారు.అందులో ఉత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత విద్యలకు చక్కని బాటలు పరుచుకుంటాయన్నారు. పరీక్షలగానే భయం, ఆందోళనతో నిద్రాహారాలు మాని రాత్రింబవళ్ళు బట్టీ పడుతుంటారని కానీ ఈ పద్ధతిలో కాకుండా తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా ఆలకించి ఎప్పటికప్పుడు పాఠాలు చదివితే పరీక్షలు సులువుగా రాయొచ్చన్నారు. ఏడాది కాలం చదివిన చదువులకు సార్ధకత రావాలన్నా, తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరాలన్నా పరీక్షలు కష్టంగా భావించకుండా ఇష్టంగా రాయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గతంలో కంటే ఎంతో మెరుగుపడ్డాయని, ఉత్తమ విద్యా ప్రమాణాలతో, ఆట పాటలతో మేడిపల్లి పాఠశాల కార్పొరేట్ కు ధీటుగా రాణిస్తోందని చెప్పారు. చదువులపై ఆసక్తి గల పేద, మధ్య తరగతి విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డి. హరిశంకర్ రెడ్డి, కె. సుభాష్ నాయక్, ఎంపల్ల అనంత రెడ్డి, మదుసూదన్ రెడ్డి, నాయకులు బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళా అధ్యక్షురాలుగా జమాల్పూర్ సునీత ఎన్నిక

● బి ఆర్ ఎస్ పారీన్ని బలోపేతనానికి ఎల్లవేళ కృషి చేస్తా.... బి సునీత బాల్రాజ్ ● మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి నియమక పత్రాన్ని అందజేశారు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 14): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం అధ్యక్షురాలుగా జమాల్పూర్ సునీత బాలరాజును స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి నియమించి నియామక పత్రం అందజేశారు. మహేశ్వర నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ క్యాంపు కార్యాలయంలో ఎంఎంసీ బి ఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గా జమలాపూర్ సునీత బాలరాజును ఏకీగ్రీవంగా నియమించి నియమక పత్రాన్ని పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధుల తోపాటు తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లా డుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీని గెలవడానికి ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతను చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నూతన మహిళా అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ... ప్రతి మహిళా ప్రతి కార్యకర్త సహకారులతో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతనానికి ఎల్లవేళ కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజకుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, సిద్ధల అంజయ్య, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, రజాక్, స్నేహ లత, పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, పార్టీ నాయకులు నాయకురాళ్ళు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత శారీరిక వికాసం

కొండాపురం వెంకటేష్



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 14) యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దారోడియం పెంపుతుందని (యోగా మాస్టర్) ఆర్టీసీ ఉద్యోగి కొండాపురం వెంకటేశం పేర్కొన్నారు. గురువారం అనంతరం యాచారం మండల పరిధిలోని నందన పార్టీ బాలుర వసతి గృహంలో గత కొన్ని రోజులగా కొండాపురం వెంకటేశం విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. వెంకటేశు గతంలో ఆయన ఒక ప్రమాదవశాత్తు కాలికి గాయమై ఇబ్బందుల గురికాగా ఎంతో ప్రమాదం నుండి గాయని యోగా ద్వారా సహజంగా మళ్ళీ అదే స్థితికి తీసుకురాగలిగారని అదే సంకల్పంతో యోగాతో తోటి వారికి మేలు చేయాలని సంకల్పంతో ఉచితంగా ఆ ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగాతో దూరలవాట్లు చెడు వ్యసనాలను అరికట్టవచ్చని యోగా మానసిక ఏకాగ్రతను కల్పిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యోగ అనేది చిన్నారులకే కాకుండా అందరికీ అవసరమని యోగాసతో ఎన్నో లాభాలు చేగురుతాయని గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన కోరారు. మానసిక శారీరక రోగాలని అరికట్టవచ్చని ఈ సందర్భంగా ఆయన గత కొంతకాలంగా అనుభవించిన తీరు ఎంతోమందికి అందించిన శిక్షణ గురించి వివరించారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 14): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ పట్టణ ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ కార్యదర్శి రమేశ్, రేవంత్ మిత్రమండలి నాయకు లు సాయిలు, అశోక్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. గురువారం హైదరాబాద్‌లో వారు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం కోసం రాజీ మార్గమే రాజమార్గం

● రేపు జరిగే లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ● వికారాబాద్ జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి14) కేసులు పరిష్కరించుకునేం దుకు రాజీ పడడమే రాజ మార్గమని వికారాబాద్ జిల్లా ఎస్పి నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. రాజీ పడదగిన కేసులలో రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల 16వ తేదీన శనివారం న్యాయ శాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుంద ని అన్నారు. కేసులలో రాజీ అవ్వాలను కున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే 16వ తేదీన జరిగే లోక్ ఆదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# నిబంధనలకు విరుదంగా వ్యవహరిస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

: ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్.

● అధిక ఫీజులు దండుకొనేందుకు అడ్మిషన్లు ప్రారంభించిన జెనీసిస్ ప్రైవేట్ పాఠశాల ● భవనాలకు అనుమతులు రాకముందే పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రచారాలు ● ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 14) :తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనలను పాటించకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అప్పుడే అడ్మిషన్లు ప్రారంభించాయనీ, అట్టి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకు మార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకు మార్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ సాగర్ హైవే దగ్గరలో జెనీసిస్ ప్రైవేట్ పాఠశాల అప్పుడే ఫ్లెక్సీలు, బ్యానర్ ఏర్పాటు చేసి అడ్మిషన్లు ప్రారంభించిందని అన్నారు. విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయనీ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం పూర్తి కాక ముందుకే ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులను దండు కొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నా లు ముమ్మరంగా చేస్తున్నారన్నారు . పెద్ద, పెద్ద భవనాలలో స్కూలు ఏర్పాటు చేసి ఆ భవనాలకు పూర్తి అనుమతులు రాకమందే ప్రవేట్ పాఠశాలల యజమానులు అడ్మిషన్ల ప్రచారాలు మొదలుపెట్టా యన్నారు. ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాం డ్ చేశారు. అలాగే ఇలాంటి పాఠశాలలకు విద్యాశాఖ అధికా రులు అను మతులు ఇవ్వకూడ దని, అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు.

